









# ఆకట్టుకున్న శకటాలు

వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి. శకటాల్లో వందేమాతరం-150 సంవత్సరాల ఇతివృత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం తో రూపొందిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివృత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచాయి.










## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

దినోత్సవ పరేడ్‌లో మొదట కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు వీ×-17 హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. ఒక పక్క టీ-90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్‌లో ప్రదర్శనకు రాగా అదే సమయంలో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ-3 ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ వాహనాలను ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చితంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్‌లు ఆకట్టుకున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్‌లో పాల్గొన్నాయి. 52 కాలిబర్ ఆర్టిలరీ గన్స్, దేశ రక్షణకే తలమానికమైన బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, సూర్యస్త్ర క్షిపణి వ్యవస్థలు ఆకట్టుకున్నాయి. శత్రులక్ష్యాలను చేధించడమే కాకుండా ప్రత్యర్థులు ప్రయోగించే ఆయుధాలను నిర్వీర్యం చేసే శక్తి ఉన్న ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థ, అభ్ర ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించారు. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాల కోసం అభివృద్ధి చేసిన మీడియా రేంజ్ మిసైల్ వ్యవస్థ కూడా పరేడ్‌లో పాల్గొంది. భారత సైన్యానికి చెందిన డ్రోన్ శక్తిని ఈగల్ ఆన్ ఆర్మ్ పేరుతో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాలను సమన్వయ పరిచిన ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ నమూనా ఆకట్టుకుంది.

### గణతంత్ర దినోత్సవం వేళ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి

అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేళ దేశం కోసం పోరాడిన అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. తొలుత దిల్లీలోని వార్ మెమోరియల్ వద్దకు వెళ్లిన ప్రధానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు స్వాగతం పలికారు. తర్వాత వార్ మెమోరియల్ వద్దకు చేరుకున్న ప్రధాని మోదీ పుష్పాంజలి సమర్పించారు. దేశం కోసం పోరాడిన వీరులకు, త్రివిధ దళాల అధిపతులతో కలిసి వందనం చేశారు. తర్వాత అక్కడి పుస్తకంలో తన సందేశం రాశారు.

### 'వికసిత్ భారత్ కోసం మన సంకల్పం బలపడాలి'

లేత నీలం రంగు జాకెట్?ను ధరించారు. ప్రధాని మోదీ 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి గణతంత్ర దినోత్సవాల్లో విభిన్నమైన తలపాగాలు ధరించడం ఒక సంప్రదాయంగా మారింది. ఇవి కేవలం ఫ్యాషన్ కోసం కాకుండా, భారతదేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తారు. గతేడాది 76వ గణతంత్ర దినోత్సవం నాడు రాజస్థాన్, గుజరాత్?లలో ప్రసిద్ధి చెందిన ఎరుపు, పసుపు రంగుల బాంధేజ్ తలపాగాను ధరించారు. గతంలో ఉత్తరాఖండ్ టోపీ, బహుళవర్ణ బాంధనీ ప్రింట్లు వంటివి ధరించి వివిధ రాష్ట్రాల సంస్కృతులకు గౌరవమిచ్చారు. జాతీయ యుద్ధ స్మారకం వద్ద నివాళులర్పించిన అనంతరం, ప్రధాని కర్తవ్య పథ్?లో జరిగే పరేడ్?ను వీక్షించడానికి చేరుకున్నారు. జాతీయ గీతం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "వందేమాతరం - 150 ఏళ్లు" అనే థీమ్?తో ఈ ఏడాది వేడుకలను నిర్వహిస్తున్నారు.

## 2047 నాటికి ప్రపంచంతో పోటీపడేలా

## ఎపి ని తీర్చిదిద్దడమే లక్ష్యం : గవర్నర్

నిజమైన శిల్పులు అన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయన్నారు. సంస్థలు తిరిగి బలపడుతున్నాయన్నారు. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని చెప్పారు. 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే విధంగా ఎపి ని తీర్చిదిద్దడమే లక్ష్యం అని అన్నారు. కలిసి కట్టుగా ఆరోగ్య, ఆనంద, సౌభాగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని గవర్నర్ చెప్పారు.

## రాజధాని అమరావతిలో తొలి రిపబ్లిక్ డే వేడుకలు

**ఎరేడ్‌లో పాల్గొన్న 11దళాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర ప్రగతిని చాటేలా 22శకటాలను ప్రదర్శించారు. వివిధ దళాల మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. గణతంత్ర వేడుకలు తిలకించేందుకు రాజధాని రైతులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.**



సవాళ్లను ఎదుర్కొంటూ ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, విశ్వాసాన్ని తిరిగి నిర్మించడానికి కృషి చేస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. నేటి వేడుక చరిత్రాత్మకమన్న ఆయన తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయజెండా ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రం స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆగిపోవడంతో ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. పాలనలో కొనసాగింపుల లేమి పెట్టుబడిదారుల నమ్మకాన్ని తగ్గించి ఆర్థిక స్థిరత్వాన్ని బలహీనపరిచిందని వ్యాఖ్యానించారు.

### పునరుద్ధరణ మార్పు ప్రయాణం:

రాష్ట్రాన్ని బలపరుస్తూ దాని భవిష్యత్తును సమృద్ధిగా తీర్చిదిద్దుతున్న ప్రతి ఒక్కరితో ఈ శుభక్షణాన్ని పంచుకోవడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ప్రగతికి శిల్పులు అని వ్యాఖ్యానించారు. ఈ ప్రయాణం సులభం కాదన్న గవర్నర్, వీటి ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని, సంస్థలు తిరిగి బలపడుతున్నాయని, ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని చెప్పారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందన్నారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర-2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని వెల్లడించారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సవాలు నుంచి మరింత బలంగా ఎదుగుతున్న ఆంధ్రప్రదేశ్: పాలన కాలానుగుణంగా మారాలి అనేది ప్రభుత్వ సిద్ధాంతమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. వేగం, పారదర్శకతే ఇప్పుడు సేవల అందింపులో కొత్త ప్రమాణాలు అని చెప్పారు. సాంకేతికత ద్వారా, సహాయం, సమాచారం, న్యాయం పౌరులకు క్షణాల్లో చేరేలా తాము వ్యవస్థను తీర్చిదిద్దుతుని, దీనినే 'వేగవంతమైన పాలన'- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అని పిలుస్తున్నట్లు వెల్లడించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాదని, ప్రతి సవాలు నుంచి మరింత బలంగా ఎదుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఆత్మవిశ్వాసాన్ని కూడా మనం వేడుకగా జరుపుకుం టున్నామని చెప్పారు. గణతంత్రాన్ని తీర్చిదిద్దిన కలలు నేడు కూడా మనకు మార్గదర్శకాలని వివరించారు. ప్రతి పౌరుడికి గౌరవం, అవకాశాలు, న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. కలసికట్టుగా ఆరోగ్య, ఆనంద, సౌభాగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామన్నారు. స్వర్ణ ఆంధ్ర దిశగా ముందుకు సాగుతున్న ఈ ప్రయాణంలో, ప్రతి గ్రామం సుభిక్షంగా, ప్రతి పట్టణం చైతన్యవంతంగా, ప్రతి నగరం సుస్థిరంగా ఎదిగే రాష్ట్రాన్ని మనం నిర్మిద్దామని పిలుపునిచ్చారు.




## డేటా ఆధారిత.. పాలనే లక్ష్యం..

సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించేలా కోరారు. 2026 సంవత్సరం టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్?గా మారాలని, ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని స్పష్టం చేశారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్సులు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్?పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్?పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. మన మిత్ర - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నట్టు...ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.

## లోక్ భవన్‌లో.. తేనీటి విందు..

శ్రీ కె. శ్రీనివాస్, ఎంఎ ఉ యుడి మంత్రి శ్రీ పి. నారాయణ, ఎక్సైజ్ మంత్రి శ్రీ కె. రవీంద్ర, రవాణా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్లు, చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, రక్షణ శాఖ సిబ్బంది, క్రీడాకారులు, పద్మ అవార్డు గ్రహీతలు, మీడియా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, మహిళా సర్పంచ్?లు, మెరిట్ విద్యార్థులు, ఎన్జీఓల ప్రతినిధులు వంటి ప్రత్యేక ఆహ్వానితులు తేనీటి విందుకు హాజరైన ఇతర ప్రముఖులలో ఉన్నారు. ముందుగా, గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ వేదిక చుట్టూ వెళ్లి అతిథులందరినీ మర్యాదపూర్వకంగా పలకరించారు.

## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు

## అద్భుతం : పవన్ కల్యాణ్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు. నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు. బారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చట్టసభే.. ప్రజాస్వామ్య గుండెకాయ

పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన తదుపరి మువన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, చట్టసభల గౌరవాన్ని పెంచుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన బాధ్యత శాసన సభ్యులకు ఉందని తెలిపారు. సమగ్ర అభివృద్ధి, సామాజిక సామరస్యత, ప్రజల ఐక్యతతో బలమైన, స్వయం సమృద్ధి కలిగిన, సుభిక్షమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకుని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దాకా సమర్థవంతంగా చేర్చే బాధ్యతను నిర్వర్తించాలని, అప్పుడు మాత్రమే రాష్ట్రం నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలమని అన్నారు. ఈ మధ్య లక్నోలో జరిగిన 86వ అఖిల భారత స్పీకర్ల సదస్సులో పాల్గొని మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించానని తెలిపారు. శాసనసభలు ప్రతి సంవత్సరం కనీసం 60 రోజులు పని చేయాలని, శాసన సభ్యులకు "నో వర్క్ -- నో పే" విధానం ఉండాలని మరియు తీరు మార్చుకోని సభ్యులపై ప్రజలకు "రైట్ టు రీకాల్" హక్కు కల్పించాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది తిరుపతిలో నిర్వహించిన తొలి జాతీయ మహిళా సాధికార సదస్సు విజయవంతంగా సాగిందని, మహిళా సాధికారతను మరింత విస్తరించడానికి అవసరమైన తీర్మానాలు ఆమోదించబడినట్లు తెలిపారు. ఇటీవల బార్బడోస్?లో జరిగిన 88వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో "ప్రజాస్వామ్యానికి ఊతమివ్వడానికి వ్యవస్థలను బలోపేతం చేయడం" అనే అంశంపై ప్రసంగించానని, లండన్?లో హౌస్ ఆఫ్ కామన్స్ మరియు హౌస్ ఆఫ్ లార్డ్స్ సభాధ్యక్షులను కలసి వ్యవస్థల పనితీరుపై చర్చించానని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ఋజ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నియామకాలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. శాసనసభ ప్రాంగణంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను దేశం మొత్తానికి పరిచయం చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇకపై రాష్ట్రంలో శాసన సభలు జరిగే సమయంలో ఉన్నత, కళాశాల విద్యార్థులను సందర్శకులుగా అనుమతించి, శాసన సభ్యుల పనితీరును అంచనావేసే అవకాశం వారికి కల్పిస్తామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా కొనసాగుతుందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పోలవరం ప్రాజెక్టు త్వరలో పూర్తికానుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సభాపతి కె.రఘురామ కృష్ణ రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్నకుమార్,అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేస్తే.. ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి..

ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు.
ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

## మహోన్నతమైన గ్రంథం రాజ్యాంగమే...

మహోన్నతమైన గ్రంథం అని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు పేర్కొన్నారు. అటు వంటి మహోన్నతమైన గ్రంథాన్ని రూపొందించడంలో రాజ్యాంగ పరిషత్ ఛైర్మన్ గా డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషి అమోఘమన్నారు. ఆ మహానుబావుడు రూపొందించిన రాజ్యాంగానికి అనుగుణంగా దేశంలోని ప్రతి పౌరుడు నడుచుకోవడమే వారికి మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూష్పాంజలి ఘటించి ఘనంగా నివాళురు అర్పించారు. అనంతరం ముువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించిన పిదప ఆయన మాట్లాడుతూ 77 వ గణంతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ఒక ఉత్తమ రాజ్యాంగంగా నిలిచిందంటే అందుకు కారణం మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందు చూపుతో అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుని గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించడమేనని ఛైర్మన్ మోషేన్ రాజు పేర్కొన్నారు. ముఖ్యంగా మన రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించారని వాటిపై దేశ పౌరులు అందరూ అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆహక్కులను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఏ మత గ్రంధమైనా మనం చేసే పుణ్య కర్మలు, పర లోకాల గురించే బోధిస్తాయని, అయితే భూమి మీద మానవత్వంతో ఏ విధంగా నడుచుకోవాలనే విషయాలన్నీ రాజ్యాంగం బోధిస్తుందన్నారు. రాజ్యాంగం అనేది విశ్వజనీయమైన గ్రంథమని, ఆ గ్రంథం అన్ని మతాల వారికి చెందనది, అటు వంటి గ్రంథంపై ప్రతి ఒక్కరూ సమగ్ర అవగాహన ఏర్పర్చుకొని, తదననుగుణంగా ప్రవర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్, జాయింట్ సెక్రటరీ విజయరాజు, ఉప కార్యదర్శులు రాజ్ కుమార్,సుబ్బారెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు!

ప్రపంచంలో అణ్వాయుధ దేశాలను వేళ్ల మీద లెక్కించుకోవచ్చు. ఎవరికెన్ని ఆయుధాలున్నా ఆయా దేశాల ప్రాణాపాయ పరిస్థితుల్లోమాత్రమే వాటిని ఉపయోగించుకోవాలి. అయినా అణ్వాయుధ దేశాల మధ్య ఓ గౌరవప్రద ఒప్పందం ఉంటుంది. ఆ మధ్య రెండు అణ్వాయుధ దేశాలలో భారత్, పాక్ ల మధ్య వాటి ప్రయోగంతో యుద్ధం రాబోతోందని ఊహా గానాలున్న తరుణంలో తాను కలుగచేసుకుని వారి మధ్య యుద్ధోన్మాదాన్ని తగ్గించానని, యుద్ధాన్ని నివారించానని పదేపదే శ్వేతసౌధాధినేత ట్రంప్రవచించే వారు. ఇప్పటికీ ఆయన ఆ పాటే పాడుతున్నారు. తనకు నోబెల్ శాంతి బహుమతి రాలేదనివాపోతూ అది ఎవరికో దక్కినందుకు ఆందోళన పడుతూ వగచినప్పుడు, ఆ నోబెల్ గ్రహీత మరియా మచాడో తనకొచ్చిన నోబెల్ బహుమతి పతా కాన్ని ఆయనకిచ్చి శాంతింప చేశారు. ఆ సందర్భంగా తానిక శాంతి వ్యాఖ్యాలు పలకనని, వివిధ దేశాల మధ్య శాంతితో తనకేమీ సంబంధం లేదని స్మశానవైరాగ్యం చెందారు. ఇంత జరిగాక తనవరకు వస్తే గానీ తగవు తెలియదన్న రీతిలో ఇరాన్పై యుద్ధం ప్రకటించి తన సేనల్ని కూడా ఆ దేశంపైకి వదిలారు. ఈ అంశంపై దూకుడు ప్రదర్శిస్తున్న ట్రంప్ అప్పుడప్పుడు సంయ మనం పాటిస్తున్నట్లు నటిస్తూనే తన యుద్ధ ప్రయత్నాలకు కారణాలు వెతుకుతున్నారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే ఊరుకోమని, అమెరికా ఆంక్షలు పెడుతోంది. స్విట్జర్లాండ్లోని దావోస్లో జరుగుతున్న వరల్డ్ఎకనామిక్ ఫోరమ్ వేదికగా డోనాల్డ్ ట్రంప్ ఇరాన్ లక్ష్యంగా హెచ్చరించారు. ఇరాన్ అణ్వా యుధాల తయారీని తాము సహించబోమని, అవసరమైతే సైనిక చర్యకు వెనకాడబోమని అన్నారు. ఆయనలా అన్నారో లేదో ఇలా అమెరికా నుంచి సేనలు ఇరాక్కు కదిలాయి. అంటే యుద్ధమేఘాలు (ఔుతీ ఎశ్రీశీబసం)ఏర్పడ్డాయన్న మాట, దక్షిణ చైనా సముద్రంలో నిలిచి ఉన్న అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహంలింకన్ ఎయిర్క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ను అమెరికా అరేబియన్ సముద్రం పర్షియా గల్ఫ్ దిశగా తరలించింది. ఎఫ్15ఈసైక్. ఈగల్ జెట్లు గగనతలంలోనే ఇంధనం నింపే కెసి135, ఎయిర్ క్రాఫ్ట్ లను సిద్ధం చేసింది. ఇవన్నీ ట్రంప్ మస్తిష్కంలోని ఆలోచనల వెంబడి జరిగిన పరిణామాలే. మధ్యప్రాచ్యం లో యుద్ధమేఘాలు (ఔుతీ ఎశ్రీశీబసం)కమ్ముకున్నట్లే. అమెరికా యుద్ధానికి సన్నద్ధమైనట్లే. ఎదుర్కొనేందుకు ఇరాన్ సేనలు సిద్ధంగానే ఉన్నాయి. క్షిపణి దాడులను సమర్థంగాప్రతి ఘటించేం దుకు థాట్, పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్ ను కూడా మోహరించారు. ఖతార్, ఇజ్రాయెల్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను ప్రేరేపితం చేసే విధంగా అమెరికా పటిష్టపరచడం వంటి చర్యలు అక్కడి పరిస్థితులకు అద్దం పడ్తున్నాయి. ఇంతకుముందే గత జూన్ నెలలో అమెరికా ఇరాన్అ ణు కేంద్రాలపై దాడులు జరిపిన విషయం తెలిసిందే. అప్పట్లో ఫోర్టో అణు కేంద్రంపై దాడులు జరిపి అమెరికా ఇరాన్ రహస్య అణ్వాయుధ తయారీ కేంద్రాలను ధ్వంసం చేసింది. ఆ సందర్భంగానే 400 కిలోల మేరకు యురే నియం అదృశ్యమైంది. దాని ఆచూకీ ఇంతదాక అమెరికా తెలుసుకోలేకపోయింది. కానీ ఎక్కడో ఇరాన్ అణ్వాయుధ తయారీకి ముందడుగు వేస్తోందన్న సందేహాల నుంచి అమెరికా బయటపడ లేదు. అందుకే ఆ అనుమానాలతోనే ఇరాన్పై అమెరికా కక్ష కట్టినట్లు ప్రయత్నిస్తోంది. ఒకపక్క శాంతి ప్రవచనాలు, మరోపక్క నోబెల్ గుర్తించని శాంతి నాకెందుకు? అంటారు. తాజాగా ఆయన వైఖరి చూస్తే ఇరాన్ అంతు చూడకుండా వదిలేట్లు లేరు. అమెరికా యుద్ధ నౌకలు విమానాలు భారీస్థాయిలో పశ్చిమాసియా వైపు కదులుతున్నాయన్నది ముమ్మాటికీ ఖచ్చిత సమా చారమే. అమెరికాకు స్నేహహస్తమిచ్చే ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ వంటిరక్షణ వ్యవస్థలన్నిటినీ ఒకే తాటిపైకి తెస్తోంది. ఇరాన్ అమెరికాల మధ్య యుద్ధం తప్పనిసరి అయితే ప్రపంచ వాణిజ్యంలో ఎన్నో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. కొన్నిదేశాలు అటు ఇటూ పాలు పంచుకుంటాయి. కాగా ఇరాన్ నియంత్రణలోని హర్మూజ్ జలసంధి గుండా ప్రతిరోజూ 2 కోట్ల బ్యారెళ్ల మేరకు చమురు రవాణా అవుతుంటుంది. ఈ రెండు దేశాల మధ్య పొరపొచ్చాలు బాగా పెరిగిపోతే ఆ జలసంధిని మూసివేస్తూ ఇరాన్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ ఇరాన్ల మధ్య కూడా పొత్తు పొసగకపోవ డమూ అసలీ సమస్యకు ప్రధాన కారణం అయ్యుండొచ్చు. ఇటీవలనే గాజా, ఇజ్రాయెల్ల మధ్య యుద్ధం ఆగింది. ట్రంప్ నేతృత్వంలోనే శాంతిస్థాపన జరిగింది. ఇరాన్ ఒకవేళ ఇజ్రాయెల్ మీద దాడి చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అదే జరిగితే ఇజ్రాయెల్కు అండదండ అమె రికాయే. ఇదే ఆలోచనతో ముందు చూపుగా అమెరికా ఇజ్రాయెల్కు పేట్రియాట్-3 శ్రేణి క్షిపణులను సరఫరా చేసింది. గతంలోనే ఇజ్రాయెల్ను ఎదుర్కొవడానికి ఇరాన్ పటిష్ట ప్రణాళికల నేపథ్యంలో ఇజ్రాయెల్కు అమెరికా బాసటగా నిలిచింది. ఇరాన్పై సైనిక చర్య తీసుకునేట ప్పుడు ఆచితూచి వ్యవహరిస్తారనుకున్న ట్రంప్ ఉన్న ట్టుండి దావోస్ నుంచి వాషింగ్టన్ తిరిగివెళ్తూ ఎయిర్ ఫోర్స్వన్ విమానంలో మీడియాతో మాట్లాడుతూ యుద్ధ ప్రయత్నాలను వివరించారు. ఇరాన్లో ప్రజల తిరుగు బాటులో ఐదువేల మందిచనిపోయారని వార్తలు వస్తున్నా, మరిన్ని ప్రాణాలు పోకుండా అమెరికా హెచ్చరించిందన్న విషయం గురించి పూర్తి వివరాలు బయటపడితే తప్ప ఇరాన్ అమెరికాలు శాంతించే పరిస్థితిలేదు.

---

### స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

# మన దేశ విధానం

**- భిన్నత్వంలో ఏకత్వమే మన ఘనత**

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యానందరావు**



**కొత్తపేట, జనవరి 26,( తెలుగు రాష్ట్రం)**

చెక్కు చెదరని రాజ్యాంగం కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని, దేశానికి దశా దిశా నిర్దేశం చేసిన గొప్ప రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజు జనవరి 26 అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం



కొత్తపేట మండలం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను తలచుకుని వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో పయనించడమే ఆ మహానుభావులకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను పుణికి పుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్ర సమరయోధులందరినీ స్మరించుకుని వారి బాటలో పయనించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మన దేశం యొక్క గొప్పతనం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ఘనతన్నారు. వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలు ఉన్నా మనందరం ఒక్కటే అని, మనమంతా భారతమాత ముద్దుబిడ్డలమని, మనది భారత జాతి..ఆ తరువాతే మరేదైనా..ఏమైనా అనేది గుర్తించుకోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చెంది, దేశ ఐక్యతకు కృషి చేయాలన్నారు. నేటి విద్యార్థులంతా భావి భారత పౌరులుగా ఈ భావనలన్నీ ప్రోది చేసుకొని దేశ సేవకు పునరంకితం కావాలన్నారు. దేశభక్తిని పెంపొందించే విధంగా నాటి స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల యొక్క వేషధారణలో బాలలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**ఆర్డీవో కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు :**

కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పి.శ్రీకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత స్థానిక పోలీసు సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆర్డీవో చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కాంతి భారతి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.





---

### కర్తవ్యపథ్‌లో ప్రత్యేక ఆకర్షణగా

# ‘ఆపరేషన్ సిందూర్’ శకటం..

**పరేడ్‌లో ప్రదర్శించిన సైన్యం**

**గణతంత్ర వేడుకల్లో ఆపరేషన్ సిందూర్ శకటం ప్రదర్శన**

**పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత్ జరిపిన మెగా ఆపరేషన్ అది**

**త్రివిధ దళాల సంయుక్త పోరాట పటిమకు ప్రతీకగా శకటం**

**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ ఆపరేషన్**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్?లో జరిగిన పరేడ్?లో త్రివిధ దళాల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన భారీ సైనిక చర్య ‘ఆపరేషన్ సిందూర్’ను ఈ శకటం ద్వారా ప్రదర్శించారు. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేనల సంయుక్త పోరాట శక్తికి, ఐక్యతకు ఇది ప్రతీకగా నిలిచింది. ‘సంయుక్త పోరాటంతో విజయం’ అనే థీమ్?తో ఈ శకటాన్ని రూపొందించారు. యుద్ధ సమయంలో ప్రణాళిక, సమన్వయంతో నిర్ణయాత్మక చర్యలు తీసుకునే భారత సంకల్పాన్ని ఇది చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్?లో భాగంగా భారత వాయుసేన జరిపిన వైమానిక దాడులు, సముద్రంలో ఆధిపత్యాన్ని నిలబెట్టిన నౌకాదళం వేగవంతమైన విన్యాసాలు, సైన్యం సాగించిన భూతల దాడులను శకటంలో కళ్లకు కట్టినట్లు చూపించారు. గతేడాది పహల్గామ్?లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ‘ఆపరేషన్ సిందూర్’ను చేపట్టారు. మే 7న తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్?లోని ఉగ్ర శిబిరాలపై దాడులతో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ సైనిక చర్యలో పాకిస్థాన్.. భారత నగరాలపై క్షిపణి దాడులకు విఫలయత్నం చేయగా, వాటిని భారత వాయు రక్షణ వ్యవస్థ సమర్థంగా నిర్వీర్యం చేసింది. ఈ ఆపరేషన్?లో భారీ నష్టాలను చవిచూసిన పాకిస్థాన్, ఇక తట్టుకోలేక కాల్పుల విరమణ చేయాలని అభ్యర్థించింది. దీంతో మే 10న ఆపరేషన్ నిలిచిపోయింది. భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా, సాంకేతికతతో కూడిన శక్తిగా భారత రక్షణ దళాలు రూపాంతరం చెందుతున్నాయని ఈ శకటం స్పష్టం చేసింది.




---





**గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం భద్రతా సిబ్బంది, అధికారులకు స్వీట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు.**

**అమరావతి జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**





తెలుగురాష్ట్రం
దినపత్రిక

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## -- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాతలకు మరియు స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ: "భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలే మన దేశ పురోగతికి పునాదులు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లనే నేడు సామాన్యులకు కూడా సమానమైన అవకాశాలు దక్కుతున్నాయి. అమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## -- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు



**అమలాపురం (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అమలాపురం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి (గూతీమ్మ ఎశీంజూట్ఖుశ్రీ) ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రి వంటి పవిత్ర ప్రాంగణంలో జెండా ఎగురవేయడం సంతోషకరమని, రోగులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలను సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరవేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమయ్యే వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బందితో పాటు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం 300 కుర్చీల వితరణ

## - వన్నె చింతలపూడి హైస్కూల్ లో ఎమ్మెల్యే ఆనందరావు గారి చేతుల మీదుగా పంపిణీ



**అమలాపురం (రూరల్), జనవరి 26:(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అమలాపురం నియోజకవర్గం, వన్నె చింతలపూడి గ్రామంలోని హైస్కూల్ నందు నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు పాల్గొన్నారు. శ్రీ పాలాటి బాలయోగి గారి దాతృత్వంతో ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం పాలాటి బాలయోగి గారు విరాళంగా సమకూర్చిన 300 కుర్చీలను ఎమ్మెల్యే ఆనందరావు గారు పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ముందుకు వచ్చిన దాతల సేవానిరతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "పాఠశాలలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు మా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో దాతల సహకారం అభినందనీయం. పాలాటి బాలయోగి గారి వంటి సేవా దృక్పథం ఉన్న వ్యక్తులు ముందుకు రావడం శుభపరిణామం" అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూరగాయలు అమ్ముకుంటున్న గిరి మహిళలపై దూసుకెళ్లిన కారు.

## -ఒకరి దుర్మరణం...మరో మహిళకు తీవ్ర గాయాలు.-ప్రమాదానికి కారణమైన ఉపాధ్యాయుడు భాస్కర్ పడాల్ పోలీసుల అదుపులో.



**చింతపల్లి, జనవరి 26 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** నిత్యజీవన పోరాటంలో భాగంగా రహదారి పక్కన కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేద గిరిజన మహిళలపై కారు దూసుకెళ్లిన విషాద ఘటన అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడింది. ప్రాథమిక సమాచారం మేరకు చింతపల్లి మండలం పెంటపాడు గ్రామానికి చెందిన కొర్ర సుశీల (42), పాంగి సావిత్రి (58) కుటుంబాల జీవనోపాధి కోసం రోజూ లాగే 516 ఈ జాతీయ రహదారి పక్కన తాము పండించిన కూరగాయలు, ఆకుకూరలు విక్రయాలు చేస్తున్నారు. అదే సమయంలో గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సాగిన భాస్కర్ పడాల్ చింతపల్లి నుంచి స్వగ్రామమైన రింతాడకు తన కారులో ప్రయాణిస్తున్నాడు. పెంటపాడు గ్రామ సమీపానికి చేరుకోగానే కారు అదుపుతప్పి రహదారి పక్కన కూరగాయలు అమ్ముకుంటున్న గిరిజన మహిళలపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో కొర్ర సుశీల తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. పాంగి సావిత్రి తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆమెను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న చింతపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన ఉపాధ్యాయుడు భాస్కర్ పడాల్?ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. మృతి చెందిన సుశీలకు భర్తతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మృతదేహాన్ని చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. సుశీల అకాల మృతితో పెంటపాడు గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

# దుర్గంబిక అమ్మవారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొయ్య శీను బాబు



**తెలుగు రాష్ట్రం తొండంగి 26/01/2026**

తొండంగి గ్రామంలో వెలిసిన ప్రజల "ఆరాధ్య దేవత దుర్గాంబికా అమ్మవారు" కలశ పూజ, బోనాల చే ఊరేగింపు ,పవిత్ర జలాలతో అమ్మవారికి అభిషేకం , ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొయ్య శీను బాబుఆ చల్లని తల్లి దీవెనలు ఆ గ్రామ ప్రజలకు, ఆపద్బాంధవుగా విరిజిల్లుతున్న ఆ దుర్గాంబికా అమ్మవారు చల్లని ఆశీస్సులు ఆ గ్రామం పై ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మొగల్తూరు, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కొత్తోట గ్రామపంచాయతీలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ పడవల సత్యనారాయణ ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జాతీయ జెండా ఎగరేసి పిల్లలకు, పెద్దలకు, మిఠాయిలు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లింగం ఏసుబాబు, మాజీ సర్పంచ్ పడవల గంగరాజు, సత్తినేని భాస్కరరావు, వార్డు నెంబర్లు, కూటమి నాయకులు, పంచాయతీ అభివృద్ధి అధికారి అంబటి శ్రీకళ, స్వర్ణ గ్రామ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా వివోఏలు, అంగనవాడి టీచర్లు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవి

## -తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు

**తాడేపల్లిగూడెం, జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** దేశ రక్షణలో సైనికులు అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం, ఎక్స్ – సర్వీస్ మెన్ అసోసియేషన్ , వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్, స్థానిక 17వ వార్డుల్లోని తెదేపా కార్యాలయంలో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన వలవల మల్లికార్జున రావు (బాబ్జి) మాట్లాడుతూప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ సమన్యాయం కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుతుందని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులకు అశ్రునివాళులర్పించారు. భారత రక్షణ రంగానికి ఎంతోమంది సైనికులను అందించిన ఘన చరిత్ర కలిగిన మిలట్రీ మాధవరం ఈ నియోజకవర్గంలోనే ఉండటం ఎంతో గర్వకారణమని చెప్పారు. భారత్ స్వాతంత్రం సాధించిన తరువాత జరిగిన యుద్ధాల్లో ఈ గ్రామానికి చెందిన ఎంతోమంది సైనికులు కథనరంగంలో పాల్గొని శత్రుసైన్యాలను చీల్చి చెండాడారని మాజీ సైనికులపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ రక్షణలో తరిస్తున్న సైనికుల కోసం మాధవరంలో క్యాంటీన్ ఏర్పాటుకు తాను, ఎమ్మెల్యే బొలిశెట్టి






శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీనివాస్ వర్మ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మాజీ సైనికులకు ఇళ్ల పట్టాలను కూడా అందిస్తామని వివరించారు. తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనమని తెలిపారు. ముందుగా వలవల బాబ్జి ఆయా కార్యాలయాలు వద్ద జెండాలను ఆవిష్కరించారు. జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్.జవహర్ పుట్టినరోజు వేడుకల్లో వలవల బాబ్జి పాల్గొని జవహర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, నాయకులు సబ్బినీసు కృష్ణమోహన్, కీలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, దాసరి కృష్ణవేణి, రమావతి, పట్నాల రాంపండు, ముప్పిడి రమేష్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, సతీష్, అడ్డాల నరసింహారావు, దలై తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత సత్యనారాయణకు అభినందనలు



**మొగల్తూరు, జనవరి 26(తెలుగురాష్ట్రం విలేఖరి):** ముత్యాలపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చినందుకు ఆ గ్రామ కార్యదర్శి మద్దెల సత్యనారాయణకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా సోమవారం ఉత్తమ పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా అవార్డు తీసుకున్నారు. ఈ అవార్డు తీసుకున్న గ్రహీత ఎం. సత్యనారాయణకు ఎంపీడీవో తిశూలపాణి, తాసిహల్దార్ కే. రాజ్ కిషోర్, డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్, గ్రామ సర్పంచ్ సూరిబాబు, ఇతర గ్రామ సర్పంచులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అంబరాన్నంటిన 77వ గణతంత్ర వేడుకలు



**జగ్గయ్యపేట, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** దేశవ్యాప్తంగా సాగుతున్న గణతంత్ర ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 150 అడుగుల జాతీయ జెండా వద్ద వేడుకలు మిన్నంటాయి. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, విజయవాడ డిసిపి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు చేసిన ప్రసంగాలు ప్రజల్లో దేశభక్తిని, స్ఫూర్తిని నింపాయి. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధికి చిరునామాగా మారుతోందని కొనియాడారు. “1950లో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున మనం గణతంత్ర దేశంగా మారాము. నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, నేడు చంద్రబాబు నాయుడు అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతున్నారు. ఐటీ, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా ఎదుగుతోంది. సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నాం. యువతకు ఉపాధి కల్పనలో మనం చేస్తున్న కృషి త్వరలోనే సత్ఫలితాలను ఇస్తుంది,” అని ఆయన ఆకాంక్షించారు. డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి గల చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. “బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొంది, మన దేశానికి మనమే చట్టాలను రూపొందించుకుని అమలు చేసుకుంటున్న గొప్ప సందర్భం ఇది. నేటి గణతంత్ర వేడుకలు కేవలం పండుగ మాత్రమే కాదు, మన హక్కులను గౌరవిస్తూనే బాధ్యతలను విస్మరించకూడదని గుర్తు చేసే సమయం. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలి. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి” అని ఆయన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ తులసి వెంకటకృష్ణారావు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం, మెప్మా సిబ్బంది, నియోజకవర్గ స్థాయి పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి గ్రామ ఇన్చార్జులు ఎంపిక

**మొగల్తూరు, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



మొగల్తూరు మండలంలో 17 గ్రామాలకు వైయస్సార్ పార్టీ గ్రామ ఇంచార్జిలను ఎంపిక చేశారు. పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు గ్రామాల వారీగా రాబోయే రోజుల్లో వైయస్సార్ పార్టీ ప్రజలు పక్షాన్ని ముందుకి తీసుకెళ్ళి బలోపేతం చేసి దట్టుగా వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు రేవు నారాయణరాజు అన్నారు. వైయస్సార్ పార్టీ మొగల్తూరు ఇన్చార్జి, జడ్పిటిసి బాబ్జి, గ్రామ పరిధిలోని ఇన్చార్జులు శేరేపాలెం పాతూరు సాధనాల నాగరాజు, కొత్తపాలెం పడవల సత్యనారాయణ, రామన్నపాలెం పాల రాంబాబు, కేపీపాలెం సౌత్ తన్నీడి గిరి, కెపిపాలెం నార్త్ కర్రి ఏసు, పేరుపాలెం నార్త్ రేవు రాంబాబు , పేరుపాలెం సౌత్ కనుమూరి ఆంజనేయరాజు, మోడి అయితం బాబ్జి, ముత్యాలపల్లి కరళ్ళ ముత్తారావు, వారతిప్ప బర్రి సోమారు, కొత్తోట కాంచర్ల బాబులు, కాళీపట్నం వెస్ట్ రామాని ఉమ, కాళీపట్నం ఈస్ట్ కొల్లాబత్తుల రవి, కోమటితిప్ప పూతినీడి నాగ సత్య, జగన్నాధపురం అల్లూరి రంగరాజు, పాతపాడు నాగ శంకరం గ్రామ ఇన్చార్జిలుగా ఎంపికైనట్లు నారాయణరాజు తెలిపారు.

# పూడుకు పోయిన డ్రైన్లు.. పట్టించుకోని అధికారులు..



**టీ. నర్సాపురం, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** బొర్రంపాలెం గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం కట్టిన డ్రైనేజీ కావడంతో పాడైపోయాయని పక్కన గృహాలు ఉన్నవాళ్లు డస్ట్ బిన్నులు లేక నిలవ ఉన్న తినుబండారాలను చెత్తను డ్రైనేజీలో వేయటం వల్ల దుర్వాసనతో ప్రజలు విషపూరితమైన జ్వరాలతో అనారోగ్య పాలవుతున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీను పున ప్రారంభించి డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పరిమి ఆధ్వర్యంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు రామరాజుకి ఘనసత్కారం



**తాడేపల్లిగూడెం, జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా రెండోసారి భాధ్యతలు చేపట్టిన ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజుని నవాబుపాలెం సొసైటీ మాజీ చైర్మన్ పరిమి వీరభద్రరావు ఆధ్వర్యంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన పలువురు తెదేపా నాయకులు సోమవారం భీమవరంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం, శాలువాతో రామరాజుని ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెలిగట్ల రాము, జగన్నాధపురం గ్రామ ఉపసర్పంచ్ గూడవల్లి శ్రీనివాస్, మొగలపు రాజు, పోనుకుమాటి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**రాజమహేంద్రవరం, జనవరి 26(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** హితకారిణి సమాజం ఉమెన్స్ హాస్టల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హితకారిణి సమాజం చైర్మన్ డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, విద్యతో పాటు నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. చదువులో ఉన్నతంగా రాణించి సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం స్థాపించిన విద్యా సంస్థలకు మంచి పేరు తేవాలన్నారు. హితకారిణి సమాజం అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి జె. వినోద్ కుమార్ మాట్లాడుతూ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం బానిస మనస్తత్వం నుంచి ప్రజలను బయటకు తీసుకురావడం కోసం అనేక సంస్కరణ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రచనల ద్వారా సమాజంలో చైతన్యం నింపారని కొనియాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన ఎంబీఏ విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సమాజం ట్రస్టీలు ఆదిరెడ్డి సత్యనారాయణ, గున్నం శ్యామ్ సుందర్, బండారు శ్రీనివాసరావు, చెరుకుమిల్లి అనంత సత్య నాగవల్లి, తణుకు శేష రత్న కుమారి, ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ఎమ్. విశాలాక్షి, ఎస్.కె.ఆర్ ఎంబీఏ మహిళా కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**చింతలపూడి, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** చింతలపూడిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా




నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ పునఃప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గపార్వతి మధుబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీదరాల మధుబాబు మాట్లాడుతూ వర్తకులు, రైతులు స్తానిక కాలనీ వాసులకు ఈ మినరల్ ప్లాంట్ వాటర్ ఉపయోగపడుతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ పురోగతికి మేక్ ఇన్ ఇండియా ఎంతో కీలకం

## -ఏపీ నిట్ డీన్ డాక్టర్ రవికిరణ్ శాస్త్రి

**తాడేపల్లిగూడెం, జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



దేశ పురోగతికి మేక్ ఇన్ ఇండియా ఎంతో కీలకమైనదని ఏపీ నిట్ డీన్ రెసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి తెలిపారు. ఏపీ నిట్ లోని పరిపాలనా భవనం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను బీఆర్ అంబేద్కర్ పరిశీలించి భారత దేశ పౌరులందరికి సమన్యాయం కల్పించే విదంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవిస్తు స్వాతంత్ర ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనమని తెలిపారు ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, ఆ మహనీయుల స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సృజనశీల ఆలోచనలకు పదునుపెడితే అద్భుతమైన ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని, ఆ దిశగా ప్రతి విద్యార్థి కృషి చేసి మేక్ ఇన్ ఇండియా స్వప్నం సాకారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ముందుగా రవి కిరణ్ శాస్త్రి జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్.డీన్, ఆచార్యులు, డాక్టర్ శీనివాసన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి,డీన్ లు డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ కూర్మయ్య, డాక్టర్ తపస్, డాక్టర్ సుదర్శన దీప, డాక్టర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## 2005 ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి



**టీ.నర్సాపురం, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేఖరి):** జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ 2005 చట్టాన్ని పునరుద్ధరించాలని విబిజిరామ్ జి2025 చట్టాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పుట్రేపులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముందుగా వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కార్పోరేట్ శక్తుల లాభాల కోసం పేదల బతుకులను బలి చేస్తుందన్నారు. కొత్త చట్టంతో ఉపాది కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2025 నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బరగడ కుమారి, శిరీష, బ్యూల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

### -డి.ఐ.పి.ఆర్.ఓ లక్ష్మీ నారాయణ సేవలు మెచ్చిన కలెక్టర్







**రాజమహేంద్రవరం, జనవరి 26(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బందిని వారి ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు మేఘా స్వరూప్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీ నారాయణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎం. లక్ష్మణా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎం. కృష్ణ వేణి, డ్రైవర్ బి. వెంకట రమణలు జిల్లా కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి, ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాలను స్వీకరించారు.ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తున్నదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధమైన నిబద్ధతతో పని చేయాలని సూచించారు.

## జనార్ధన స్వామి వారి ఆలయం వద్ద కాణిపాక వినాయక స్వామి ధర్మ ప్రచార రథం

**ఆలమూరు, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేకరి):**



కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి ధర్మ ప్రచార రథం సోమవారం మధ్యాహ్నం ఆలమూరు జనార్ధన స్వామి వారి ఆలయం వద్దకు విచ్చేసింది. భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చి ఈ ప్రచార రథానికి స్వాగతం పలికారు. పసుపు నీటితో వినాయకస్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులు గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

## కేంద్ర కారాగారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం




**రాజమహేంద్రవరం, జనవరి 26(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన స్మరణార్థంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఘనంగా జరిగాయి. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర కారాగార పరేడ్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు కారాగార పర్యవేక్షణాధికారి (ఇన్?చార్జ్) ఎమ్. రాజకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కారాగార అధికారులు, సిబ్బంది నిర్వహించిన సెర్మోనియల్ పరేడ్?ను తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలనీ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలే నేటి స్వేచ్ఛకు పునాదని పేర్కొన్నారు. గార్డింగ్ సిబ్బంది చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తాయి. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన కారాగార అధికారులు, సిబ్బందికి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారాగార వైద్యాధికారులు, ప్రత్యేక మహిళా కారాగార సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఫుడ్ సేఫ్టీ అవగాహన సదస్సు




**తాడేపల్లిగూడెం, జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తాడేపల్లిగూడెం ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రత్నం ఆధ్వర్యంలో స్థానిక గుణ్ణం వేణుగోపాల్ ఫంక్షన్ హాల్ లో హోటల్, ఫుడ్ నిర్వాహకులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ హోటళ్లలో పాటించాల్సిన ఆహార భద్రతా నిబంధనలపై విస్తృతంగా వివరించారు. హోటళ్లలో జరిగే అశుభ్రత, కిచెన్ రూమ్స్?లో పరిశుభ్ర వాతావరణం లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. ముఖ్యంగా ఆహారంలో వాడే టెస్టింగ్ సాల్ట్, కృత్రిమ రంగులు శరీరానికి హానికరమని కేన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థాలను వాడటం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఫుడ్?లో అనవసర కెమికల్స్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. కొత్త ఫుడ్ సేఫ్టీ చట్టాలపై హోటల్ యజమానులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తప్పవని వెంకట రత్నం స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సు ద్వారా హోటల్ నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించి, ప్రజలకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోటల్, ఫుడ్ నిర్వహకులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న అక్కునాయుడు



**ఆలమూరు, జనవరి 26 (తెలుగురాష్ట్రం విలేకరి):** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం అందించిన ఉత్తమ సేవ పురస్కార అవార్డును స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ బి. అక్కు నాయుడు అందుకున్నారు. సోమవారం అమలాపురంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలకు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా సేవలందిస్తూ లా అండ్ ఆర్డర్ ను గౌరవిస్తూ, పోలీసుల ద్వారా నేరాలను నియంత్రిస్తూ ప్రశాంతతను నెలకొల్పుతూ ఖచ్చితమైన ముందస్తు సమాచారం సేకరించడంలో అలసత్వం లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు అక్కు నాయుడును రెండు మండలాలకు చెందిన పలువురు అభినందించారు.

**అనారోగ్యానికి గురైన గోపవరం నీటి సంఘం అధ్యక్షులు ఆకుల రమణ గారిని పరామర్శించిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు**



## మోదుగగుంటలో ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



**తాడేపల్లిగూడెం, జనవరి 25 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంటలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉభయ గోదావరి జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ పోటీల్లో మొత్తం 25 జట్లు పాల్గొన్నాయి. ఆయా పోటీల్లో తలపడిన జట్లు నువ్వా నేనా అన్నట్టుగా ఎంతో రసవత్తరంగా సాగాయి. ఫైనల్ పోటీల్లో మోదుగగుంట, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సంగాయిగూడెం జట్లు తలపడ్డాయి. చివరి వరకు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ తుది పోరులో మోదుగగుంట జట్టునే విజయం వరించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన ముగింపు సభలో సర్పంచ్ కట్టా జానకి రామయ్య, మాజీ సర్పంచ్ ఏపూరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వల్లేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ ను రెండు రోజులపాటు ఎంతో సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు వచ్చిన క్రీడాకారులందరికి భోజనాలు ఏర్పాట్లు చేసిన టోర్నమెంట్ నిర్వాహకులను, గ్రామంలోని యువకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మొదటి స్థానంలో నిలిచిన మోదుగగుంట జట్టుకు రూ.10 వేలు, రెండో స్థానం సాధించిన తూర్పుగోదావరి జిల్లా సంగాయగూడెం జట్టుకు రూ. 7 వేలు, మూడో స్థానంలో నిలిచిన తూర్పుగోదావరి జిల్లా చిన్నాయగూడెం జట్టుకు రూ. 5 వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిద్ధ వీర్రాజు గుల్లపల్లి కొండరాజు, కామన గణపతి, గుల్లపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన హెడ్ కానిస్టేబుల్



**నాయుడుపేట, జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఓ మద్యం షాపు వద్ద ఆదివారం సాయంత్రం 30 వేల రూపాయలు మామూలు తీసుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం షాపు వారు మామూళ్ల విషయంలో పగడ్బందీగా వ్యవహరించి హెడ్ కానిస్టేబుల్ ను ఏసీబీ అధికారులకు పట్టించారు. ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజును నాయుడుపేట పట్టణ పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేపట్టడం జరిగింది. కాగా పట్టణ సీఐ బాబీ, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజులపై ఏసీబీ ఏఎస్పి విమల కుమారి, డిఎస్పి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## యువత దేశభక్తిని అలవర్చుకోవాలి

### -వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి వడ్డీ రఘురాం

**తాడేపల్లిగూడెం, జనవరి 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు సూచించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ యువత దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాడేపల్లి గూడెం మండలం బంగారుగూడెం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు మేడంకల శ్రీను అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు, శ్రీను ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ దేవుని దయతో త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీనివాస్, మాకరాజు సతీష్, దారపురెడ్డి శ్రీనివాస్, కృపావరం తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు.

**-గణతంత్ర వేడుకల వేదికగా అభివృద్ధి సమీక్ష...చింతపల్లిలో సర్పంచ్ పుష్పలత స్పష్టమైన ఆదేశాలు.**





**చింతపల్లి, జనవరి 26 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** చింతపల్లి మేజర్ పంచాయతీ సచివాలయ ప్రాంగణంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే తన లక్ష్యమని, ఆ దిశగా చింతపల్లి పంచాయతీని అభివృద్ధి పథంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గ్రామ ప్రజల సమిష్టి సహకారం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు. గణతంత్ర వేడుకల అనంతరం సర్పంచ్ పుష్పలత స్థానికంగా ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పారిశుద్ధ్య నిర్వహణకు పంచాయతీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, చెత్త శుద్ధి ప్రక్రియను మరింత శాస్త్రీయంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చే దిశగా కఠిన చర్యలు చేపట్టాలని, ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న రహదారులు, కాలువలు, పారిశుద్ధ్య పనులు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని స్పష్టం చేస్తూ, ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూర్ సాహెబ్, వార్డు సభ్యులు వెంకటేశ్వరమ్మ, కంకిపాటి రమణమ్మ, బండారు అప్పలనాయుడు (నాయుడు), వసుపరి వెంకటలక్ష్మి, చింతపల్లి పంచాయతీ కార్యదర్శి ముక్కలి వెంకటరావు, పంచాయతీ విస్తరణాధికారి అంబేద్కర్, సచివాలయ సిబ్బంది, టీడీపీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్రం.. స్ఫూర్తిమంత్రం..

**-మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా**



**రాజమహేంద్రవరం, జనవరి 26(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో పాటు కమిషనర్ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని మహాత్మ గాంధీ, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ గీతాలను విద్యార్థులు ఆలపించి కార్యాలయ ఆవరణాన్ని దేశభక్తితో నింపారు. అనంతరం కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిన ఈ శుభదినోత్సవాన్ని పురస్కరించుకుని నగర ప్రజలు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలు అందించి నగర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. భారతదేశం ప్రగతిపథంలో దూసుకెళుతూ శక్తివంతమైన దేశంగా మారుతోందని, అందుకు ఆధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 దేశ ప్రజలకు పండుగలాంటిదన్నారు. మన రాజ్యాంగం వల్లే భారతదేశం ప్రపంచంలో ప్రత్యేకంగా నిలిచిందన్నారు. అటువంటి రాజ్యాంగ విలువలు, హక్కులను కాపడటం ప్రతిఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ దాలిపర్తి వేమన, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ దాసరి ప్రియ సౌజన్య, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ గంట స్వరూప దేవి, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ శైలజవల్లి, డిప్యూటీ డైరక్టర్ రామారావు, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఈ రీటా, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ ఎ.వినూత్న, మదర్షా అలీ, సీఎంఎం రామలక్ష్మి, అకౌంటెంట్ నాగమణి, ఆర్ఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోడకొండమ్మ ఘాటిలో లారీ -కారు ఢీ...మహిళలకు తీవ్ర గాయాలు!











**చింతపల్లి, జనవరి 26 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** చింతపల్లి మండలంలోని లంబసింగి-- బోడకొండమ్మ ఘాటిలో సోమవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. బోడకొండమ్మ ఆలయ సమీపంలోని దిగువ భాగంలో ఉన్న మూడో ప్రమాదకర మలుపు వద్ద లారీ, కారు ఎదురెదురుగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు ముక్కు, నుదుటిపై తీవ్ర గాయాలయ్యాయి.నర్సీపట్నం నుంచి చింతపల్లి వైపు వస్తున్న లారీ, చింతపల్లి నుంచి నర్సీపట్నం వైపు వెళ్తున్న కారు మలుపు వద్ద ఎదురెదురుగా తారాసపడ్డట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మలుపు వద్ద వేగ నియంత్రణ కోల్పోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. ఢీకొన్న ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ భయానక పరిస్థితులు నెలకొనగా, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నర్సీపట్నం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన మహిళలను 108 అంబులెన్స్ సహాయంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. బోడకొండమ్మ ఘాటి ప్రాంతంలో వరుసగా ఉన్న మలుపులు, ఇరుకైన రహదారి, అధిక వేగమే తరచూ ప్రమాదాలకు దారితీస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘాటిలో హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజా స్వామ్య పరిరక్షణకు కంకణ బద్ధులై ఉండాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పిలుపు నిచ్చారు.









**తెలుగు రాష్ట్ర ప్రతినిధి తుని 26/01/2026** భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులతో పాటు బాధ్యదతలకు ప్రతి పౌరుడు గుర్తె?రిగి ప్రజా స్వామ్య పరిరక్షణకు కంకణ బద్ధులై ఉండాలని మాజీ ఆర్థిక మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పిలుపు నిచ్చారు.తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసారు.తొలుత జాతి పిత పూజ్య బాపూజీ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన యనమల అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈకార్యక్రమంలో గొర్ల వీరబాబు కొల్లు సత్యనారాయణ పేరూరి కృష్ణ గజ్జి రాంబాబు కోన కన్నారావు చామంతి సత్తిబాబు చామంతి సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**-చింతపల్లి ప్రభుత్వ కార్యాలయాలలో రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం!**





**చింతపల్లి, జనవరి 26 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చింతపల్లి మండల కేంద్రంతో పాటు మారుమూల గిరిజన గ్రామాల్లోనూ ఘనంగా జరిగాయి. అడవులు, కొండల మధ్య ఉన్న గ్రామాలకూ గణతంత్ర వేడుకల వెలుగు పాకింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, న్యాయస్థానాలు మువ్వన్నెల జెండాలతో శోభిల్లాయి. ఎక్కడ చూసినా జాతీయ గీతాల నినాదాలు, దేశభక్తి సందేశాలతో వాతావరణం దేశప్రేమతో ఉప్పొంగింది. మండల కేంద్రంలోని చింతపల్లి సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసు అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం, శిశు సంక్షేమ శాఖ (అంగన్వాడి), కేంద్ర కాఫీ బోర్డు కార్యాలయం, చింతపల్లి సబ్ డివిజన్ అటవీ శాఖ కార్యాలయం, చింతపల్లి ప్రధమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణ, మండల విద్యాశాఖ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగురవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. రాజ్యాంగ విలువలు, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి అంశాలపై అధికారులు, ఉపాధ్యాయులు ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలనే సందేశాన్ని ఇచ్చారు. మారుమూల గిరిజన గ్రామాల్లోనూ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరిలోనూ దేశంపై గర్వం వెల్లివిరించింది. కొండ ప్రాంతాల్లోనూ మువ్వన్నెల జెండా రెపరెపలాడటం గణతంత్ర దినోత్సవానికి ప్రత్యేక వైభవాన్ని తీసుకొచ్చింది. చింతపల్లి మండలమంతా దేశభక్తి పరిమళాలతో గణతంత్ర పండుగ ఘనంగా ముగిసింది.



